# బుర్ర కథ

జానపద కళారూపాల్లో అతి ముఖ్యమైన వాటిలో "బుర్ర కథ" ప్రధానమైంది. బుర్రకథ తెలుగు ప్రజల జీవితంలో ఒక భాగమైపోయింది. అద్భుత వీర రసాలతో కూడిన కథలను "బుర్ర కథ" ద్వారా వింటూవుంటే రక్తం ఉడుకెత్తుతుంది. సమాజం ఉత్తమ మార్గ దిశగా పయనించుటకు ఎంతగానో ఉపయోగపడే ఉత్తమ ప్రబోధ మార్గం బుర్రకథ. లాస్యం, హాస్యం, భాష ఈ మూడింటిలో జనాకర్షణ పొందింది. "బుర్రకథ" పుట్టి 50 సంవత్సరాలే అయినా ఆ పుట్టుకకు కారణమైన అసలు రూపం మాత్రం ॥వ శతాబ్దం నాటి "జంగం" కథలు అనే కళారూపం. బుర్రకథారూపాన్ని మొట్టమొదటిసారిగా పరిచయం చేసినవారు శ్రీ కాకుమాను సుబ్బారావు, శ్రీ సుంకర సత్యనారాయణ. వీరు తమ బుర్రకథలలో జంగం కథలలోని రగడలు, యక్షగానంలోని దృశ్యవిధానాన్ని అద్భుత మిశ్రరూపంగా ప్రచారం చేశారు. శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ గారు కూడా చాలా బుర్రకథలు వ్రాశారు. బుర్ర కథలో వివిధ జానపద కళారూపాలలోని కొన్ని వస్తువులను తీసికొనుట జరిగింది. ఉదాహరణకు తంబుర వాద్యాన్ని, శారద మరియు జంగం కథకుల నుండి మరియు చాలా కళారూపాలలో ఉపయోగించబడే ఢిక్కీలను తీసుకొనుట జరిగింది.



బుర్రకథలో ముఖ్య కథకుడు పొడుగాటి అంగరకాను ధరించును. జంగం కథలలో ఈ అంగారక తెలుపు మరియు కొమ్ము గొల్లకథలలో ఎరుపుదై వుంటుంది. పసుపు మరియు ఆకుపచ్చ రంగులు బుర్రకథలలో ఉపయోగిస్తారు. తలపాగాకు పింఛం పెట్టుబడి ఉంటుంది. కుడిభుజం మీద తంబురా పెట్టుకొని బొటనవ్రేలు, చూపుడు వేళ్లకు అందెలు ఉంటాయి. బుర్ర కథలో ఇద్దర వంతలు ఉంటారు. ఒకరు హాస్యగాడు. ఇతను

సమకాలీన సమస్యలపై కూడా చాలా బుర్రకథలు తయారగుచున్నవి. ఉదాహరణకు (1) ఎయిడ్స్ (2) వరకట్నం (3) పర్యావరణ పరిరక్షణ మొదలైన సమస్యలై కొత్తకథలు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో వివిధ జిల్లాలలో ప్రస్తుతం 80 దాకా బుర్రకథ చెప్పే బృందాలు ఉన్నాయి. వాటిలో 25 బృందాల పరిస్థితి బాగుండి మంచిపేరులో ఉన్నారు. శ్రీరామనవమి, శ్రీ గణపతి నవరాత్రులు, దేవీ నవరాత్రులు, శివరాత్రి మొదలగు ఉత్సవాల సమయంలోను, ఎన్నికల సమయంలోను బుర్రకథ చెప్పేవారికి ఎక్కువ అవకాశాలు వస్తున్నాయి.